నేడు దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ

హాజరు కానున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

బచ్చన్నపేట, మార్చి 22 : మండలంలోని కొన్నె గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిదాత దొడ్డి కొమురయ్య విగ్రహ ఆవిష్కరణ ఈనెల 23న నిర్వహించనున్నట్లు కురుమ సంఘం నేతలు వెల్లడించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు కొమురయ్య విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డితోపాటు కురుమ సంఘం జిల్లా, రాష్ట్ర నేతలు హాజరవుతారని కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం బీరప్ప గుడి వద్ద బహిరంగ సభ ఉంటుందని పేర్కొన్నారు.

బీఆర్ఎస్వీ నాయకుల ముందస్తు అరెస్ట్

జనగామ అర్బన్ పీఎస్‌లో పోలీసులు అరెస్ట్ చేసిన బీఆర్ఎస్వీ నాయకులు

జనగామ చౌరస్తా, మార్చి 22: రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం 7శాతం నిధులను కేటాయించడంపై నిరసనగా బీఆర్ఎస్వీ శనివారం చలో అసెంబ్లీకి పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్వీ జనగామ పట్టణ నాయకులు ఉల్లెంగుల సందీప్, ఇరుగు యాకన్న చలో అసెంబ్లీకి వెళ్లకుండా పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పీఎస్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ నాయకులు సందీప్, యాకన్న మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నిర్బంధ పాలన కొనసాగిస్తున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యానికి విలువ లేకుండా పోయిందని తెలిపారు. విద్యారంగానికి నిధుల కేటాయింపు పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులకు వ్యతిరేకంగా జారీచేసిన సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలని కోరారు.

మహా ధర్నాకు పంచాయతీ కార్మికులు తరలాలి

జనగామ చౌరస్తా, మార్చి 22: గ్రామ పంచాయతీ ఉద్యోగులు ఈనెల 25న ఇందిరా పార్క్ వద్ద సమస్యల పరిష్కారం కోసం చేపట్టే 'మహా ధర్నా'కు తరలాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని బతుకమ్మకుంటలో ఎంప్లాయిస్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాలడుగు సుధాకర్, విశిష్ట అతిథిగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాపర్తి రాజు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీ కార్మికులను పర్మనెంట్ చేస్తామని, వేతనాలు పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీలు ఇచ్చి, బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని తెలిపారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 62వేల పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇందిరాపార్క్ వద్ద జరిగే మహా ధర్నాను పంచాయతీ కార్మికులు విజయవంతం చేయాలని కోరారు. కార్మిక నాయకులు నారోజు రాంచంద్రం, మల్లాచారి, బస్వరాంచందర్, వెంకటేశ్వర్లు, మల్లేశ్, బాలనర్సయ్య, సిద్ధయ్య, సోమన్న, పరంజ్యోతి, నాగరాజు పాల్గొన్నారు.

27న ధర్నా విజయవంతం చేయాలి

బచ్చన్నపేట, మార్చి 22 : గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈనెల 27న తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బెల్లంకొండ వెంకటేశ్, మినాలపురం ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

శ్రీ లక్ష్మీప్రసన్న రియల్ ఎస్టేట్స్

★రామన్నపేట: G+2, 3 బెడ్‌రూమ్స్, 2 సింగిల్ పోర్షన్స్, 2 సింగిల్ బెడ్ రూమ్స్, 204 గజాలు, 80 లక్షలు, G+1, 30 Lakhs, G+2, 2, 20, Co, G+1, 1.50 C 204, 65 Lakhs, 73.18 Lakhs, G+1, 84.45 Lakhs. Cell: 8096104080, 9292104080
NTW-336910

EAPCET NEET
ONLINE CRASH COURSE
30 days @ Rs 8888/-
TEST SERIES
5 Grand Tests @ 888/-
50% Discount Today
Call: 8645 322 633
Jatadhara Ed Tech

WANTED
jobs Apply Now!
★ WANTED Telecallers in Education Sector. Salary 10,000/- Full time & part time 5,000/- Incentives are 10,000/- per Admission Cont:9908432153 & 7288826032.
NTW-6572

గేటెడ్ కమ్యూనిటి ఇండిపెండెంట్ హౌసెస్

★ గోపాలపురం (HNK), 0% వడ్డీతో సులభ వాయిదాలతో సొంత ఇంటి కలను సాకారం చేసుకోండి. KUDA Approved గేటెడ్ కమ్యూనిటి ఇండిపెండెంట్ హౌసెస్ (2BHK) సెల్: 6305185315.
NTW-332483

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330667-All

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

TOURS & TRAVELS
★16/04/25 అయోధ్య, కాశీ, నేపాల్, ముక్తినాథ్ యాత్ర & 09/05/25 సరస్వతీ పుష్కరాలు, చార్‌ధామ్ యాత్ర. రై+బ+భో+వ. భాగ్యలక్ష్మి టూర్స్. Ph: 9397617094.
NT-1899

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా చేపట్టాలి

- జిల్లా వ్యాప్తంగా 300 కేంద్రాల ఏర్పాటు
- 2.35లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలే లక్ష్యం

సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, మార్చి 22: జిల్లాలో రబీ సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శనివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్‌సింగ్‌తో కలిసి కలెక్టర్ ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 300 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. వరి పంటకు సంబంధించి జిల్లాలో 3లక్షల 75వేల 453 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని అంచనా ఉందని తెలిపారు. అందులో 2 లక్షల 35 వేల 954 మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. వీటిలో సన్నరకం ధాన్యం 62,013 మెట్రిక్ టన్నులు, దొడ్డు రకం ధాన్యం 1లక్ష 73వేల 941 మెట్రిక్ టన్నులు సేకరించాలని సూచించారు. సన్న రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు 119, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు 181 ఉంటాయని తెలిపారు. సహకార సంఘాల ఆధ్వర్యంలో 134 కేంద్రాలు, ఐకేపీ 164, డీసీఎంఎస్ ద్వారా 2కేంద్రాల చొప్పున మొత్తం 300 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు. ధాన్యం 'ఏ' గ్రేడ్ రకం క్వింటాల్‌కు రూ.2,320, సాధారణ రకం రూ.2,300 మద్దతు ధర చెల్లించడం జరుగుతుందన్నారు. మద్దతు ధరతోపాటు సన్నాలకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లించనున్నట్లుగా పేర్కొన్నారు. వేసవి కాలం దృష్ట్యా ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులకు తాగునీరు, షామియానాలతోపాటు ఇతర మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ప్పటి నుంచి కొనుగోలు ప్రక్రియ పూర్తయి మిల్లులకు పోయేంత వరకు నిర్వాహకులు ట్రాకింగ్ సిస్టం మెయింటేన్ చేయాలని తెలిపారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఒకే దగ్గర కాకుండా కొద్ది దూరంలో ఉండాలన్నారు. ఎఫ్ఏక్యూ ప్రమాణాలకు లోబడి బాగా ఆరబెట్టి, శుభ్రపర్చిన ధాన్యం రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా క్షేత్రస్థాయిలో చైతన్యపర్చాలని సూచించారు. సీఎంఆర్‌కు ఖరీఫ్ సీజన్ 2024-25కు సంబంధించి ప్రభుత్వానికి మిల్లర్లు అప్పగించాల్సిన బియ్యాన్ని త్వరగా అందజేయాలన్నారు. ఆర్డీవో గోపీరామ్, డీఆర్డీవో వసంత, డీఎం సివిల్‌సప్లై హతీరామ్, డీఏవో రామారావు, కోఆపరేటివ్ అధికారి రాజేందర్, మార్కెటింగ్ అధికారి నరేంద్ర పాల్గొన్నారు.

రూ.7లక్షల ఎల్ వోసీ మంజూరు

బచ్చన్నపేట, మార్చి 22 : మండలంలోని కేశిరెడ్డిపల్లికి చెందిన నిరుపేద నిమ్మ మదన్‌మోహన్‌రెడ్డి కుమారుడు నిమ్మ మాన్విత్ చికిత్స కోసం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి మంజూరు చేయించిన రూ.7లక్షల ఎల్‌వోసీ మంజూరుపత్రాన్ని బాధిత కుటుంబానికి అందించారు. తొమ్మిదేళ్ల మాన్విత్ చెవికి సంబంధించిన వ్యాధితో బాధపడుతుండగా కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్ర చికిత్స అవసరమని, ఇందుకు డాక్టర్లు రూ.10లక్షలు ఖర్చవుతుందని వెల్లడించారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు విన్నవించగా వెంటనే స్పందించి రూ.7లక్షల ఎల్‌వోసీ మంజూరు చేయించి మంజూరు పత్రాన్ని వారికి అందించారు. బాధిత కుటుంబ సభ్యులు అడగ్గానే సాయం చేసిన ఎమ్మెల్యే పల్లాకు కృతజ్ఞతలు తెలిపారు.

27న కొడకండ్ల అంగడి వేలం

కొడకండ్ల, మార్చి 22: మండల కేంద్రంలో ప్రతి గురువారం జరిగే అంగడిలో పశువులు, మేకలు, గొర్రెల రాదారి, తైబజార్ (ఏప్రిల్ 1, 2025 నుంచి మార్చి 31, 2026 వరకు) వేలం ఈనెల 27వ తేదీన నిర్వహించనున్నట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేశ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 26న రూ.20వేలం డీడీ లేదా నగదు డిపాజిట్ చెల్లించి, టెండరు షెడ్యూల్ రూ.వెయ్యి చెల్లించి షెడ్యూల్ పొందాలని సూచించారు.



స్వాధీనం చేసుకుంటున్నట్లు ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తున్న బ్యాంకు సిబ్బంది

రైతు భూమిలో డీసీసీబీ ఫ్లెక్సీ

దేవరుప్పుల, మార్చి 22: మండలంలోని మాధాపురానికి చెందిన వీరారెడ్డి అశోక్‌రెడ్డి తన భూమి కుదువ పెట్టి జిల్లా కోఆపరేటివ్ బ్యాంకు (డీసీసీబీ)లో అప్పు తీసుకుని బకాయి పడగా శనివారం బ్యాంకు అధికారులు ఆ భూమిలో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఏడేళ్ల క్రితం తన నాలుగు ఎకరాలు భూమిని డీసీసీబీలో కుదువబెట్టి సుమారు రూ.8లక్షల రుణం తీసుకున్నాడు. తిరిగి చెల్లించకపోవడం, వాయిదాలు మీరడంతో ఈ భూమిని సహకార చట్టం 1964 ప్రకారం వేలం వేసేందుకు స్వాధీనం చేసుకున్నట్లు ఆ భూమిలో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఈ భూమి వద్దకు డీసీసీబీ జనగామ బ్రాంచ్ మేనేజర్ సంతోషి, వరంగల్ డీసీసీబీ ఏజీఎం రాజు, డీసీసీబీ ఉద్యోగులు శ్రీనివాస్, భాస్కర్‌రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ భాస్కర్‌రెడ్డి, ప్రసాద్, స్థానిక కోఆపరేటివ్ బ్యాంక్ సీఈవో కృష్ణమూర్తి, సిబ్బంది ధారావత్ రాజశేఖర్ ఉన్నారు.

నెలాఖరులోగా ఎల్ ఆర్ఎస్ చేసుకోవాలి

జనగామ రూరల్, మార్చి 22: గతంలో ఎల్ఆర్ఎస్ ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న వారు ఈనెలాఖరులోగా చెల్లించాలని జిల్లా పంచాయతీ అధికారి స్వరూపారాణి తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఆన్‌లైన్ చేసుకున్న స్థలాలకు 25శాతం రాయితీ ఇచ్చినట్లు తెలిపారు. గ్రామాల్లో ఇంటిపన్నులు పూర్తిగా చెల్లించేలా కృషి చేయాలన్నారు. ఎంపీడీవో ఉప్పుగల్లు సంపత్‌కుమార్, వివిధ గ్రామాల పంచాయతీ అధికారులు, కారోబార్లు పాల్గొన్నారు.

హెడ్‌కానిస్టేబుల్‌కు సన్మానం

హెడ్ కానిస్టేబుల్‌ను సన్మానిస్తున్న ఎస్సై శ్రీదేవి

తరిగొప్పుల, మార్చి 22: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేసి డిప్యూటేషన్‌పై విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ హైదరాబాద్‌కు బదిలీ అయిన ఎం. శ్రీనివాస్‌ను శనివారం స్థానిక పోలీసులు ఘనంగా సన్మానించారు. ఎస్సై శ్రీదేవి ఆధ్వర్యంలో తోటి సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. హెడ్ కానిస్టేబుల్‌గా మూడేళ్లు ఆయన సేవలను ఆమె కొనియాడారు.

పాలకుర్తి: భద్రయ్య మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

దేవరుప్పుల: చిలకమ్మ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

మృతుల కుటుంబాలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

పాలకుర్తి/ దేవరుప్పుల, మార్చి 22: మండలంలో ఇటీవల మృతిచెందిన వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శనివారం పరామర్శించారు. బమ్మెరలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొండ భద్రయ్య అనారోగ్యంతో మృతిచెందగా మృతదేహంపై మాజీ మంత్రి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తిరుమలగిరిలో మారుజోడు పుల్లమ్మ మృతిచెందగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మట్ట శ్రీను ప్రమాదవశాత్తు గాయపడగా పరామర్శించి ధైర్యం చెప్పారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, దార శంకరయ్య, రంగినేని సత్యనారాయణరావు, బత్తిని గోపాల్, ఎన్నకూస యాకయ్య, జోగు గోపీ, కౌడగాని సుధాకర్, మాజీ ఉప సర్పంచ్ బక్క నాగరాజు, మాజీ స్పర్పంచ్ కూటికంటి రాజు ఉన్నారు. దేవరుప్పుల మండలం లకావత్ తండా సర్పంచ్ జాటోత్ కవిత అత్త జాటోత్ చిలకమ్మ(60) అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా శనివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆమె చిత్రపటానికి పూలవేసి నివాళులర్పించారు. కవిత భర్త బీఆర్ఎస్ నాయకుడు ఆనంద్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్ఎస్ మండల నాయకులు పల్లా సుందర రాంరెడ్డి, బస్వ మల్లేశ్, ఏల సుందర్, చింత రవి, ధరావత్ రాంసింగ్, అనంతోజు కృష్ణమూర్తి, గండిపల్లి యాకయ్య, బిళ్ల యాదవరెడ్డి, శీల తిరుమల్లేశ్, లాలూనాయక్, ఉపేందర్, బావ్‌సింగ్, హర్యానాయక్, కన్నెబోయిన సురేష్, మూఢ రాంచందర్, భూక్యా వెంకట్, మంగ్యా, అజ్మీరా పాండు, బిక్కు, కిషన్ ఉన్నారు.

కాంట్రాక్ట్ వైద్యుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

జనగామ చౌరస్తా, మార్చి 22: జిల్లాలోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆస్పత్రుల్లో కాంట్రాక్ట్ వైద్యులుగా సేవలందించేందుకు ఎంబీబీఎస్‌ల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఆస్పత్రుల సూపరింటెండెంట్ డాక్టర్ జీ వీరాంజనేయులు తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని స్టేషన్ ఘన్‌పూర్ ప్రాంతీయ ఆస్పత్రి, పాలకుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రం, జఫర్‌గఢ్ సామాజిక ఆరోగ్య కేంద్రం, బచ్చన్నపేట సామాజిక ఆరోగ్య కేంద్రంలో గైనకాలజీ, పిల్లల వైద్య నిపుణులు, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, మత్తు, నేత్ర వైద్యుల పోస్టులకు ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 26వ తేదీ సాయంత్రం 5గంటల్లోపు కలెక్టరేట్‌లోని రెండో అంతస్తులో ఉన్న సూపరింటెండెంట్ కార్యాలయం, రూమ్ నంబర్ ఎస్-16లో దరఖాస్తులు సమర్పించాలని పేర్కొన్నారు. సివిల్ అసిస్టెంట్ సర్జన్ (స్పెషలిస్ట్) వైద్యులకు నెలకు రూ.1లక్ష, సివిల్ అసిస్టెంట్ సర్జన్/జీడీఎంవోకు రూ.52,351 చొప్పున వేతనం చెల్లించనున్నట్లు వివరించారు. మరిన్ని వివరాలతోపాటు దరఖాస్తులకు వెబ్‌సైట్ ఐడీ https//jangaon.telangana.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

యాదవ శంఖారావానికి భారీగా తరలిరావాలి

కరపత్రాన్ని అందిస్తున్న జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్

నర్మెట, మార్చి 22: ఈనెల 28వ తేదీన యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎన్ఎంఆర్ గార్డెన్‌లో నిర్వహించే యాదవ శంఖారావం సభకు భారీ సంఖ్యలో యాదవులు తరలిరావాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు తాటికొండ వెంకటేశ్ యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని యాదవసంఘం సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యాదవుల హక్కుల సాధన కోసం యాదవ బిడ్డలు ముందుకు రావాలన్నారు. మండల అధ్యక్షుడు చెవుల రాజు, యాదవ సంఘం అధ్యక్షుడు కన్నెబోయిన గట్టయ్య, జిల్లా కోశాధికారి నక్కల రవి, నర్మెట గ్రామ అధ్యక్షుడు ఎర్రబోయిన రాజు, ఉపాధ్యక్షుడు దొండకాయల కుమార్, కార్యదర్శి కన్నెబోయిన కుమార్, ఉపాధ్యక్షులు ముద్దం గట్టయ్య, మారబోయిన కుమార్, నక్కల తిరుపతి, ముక్కెర రవి, ఐలయ్య, నక్కల గట్టయ్య, కూకట్ల రవి, భీమయ్య, మహేందర్, కృష్ణ పాల్గొన్నారు.

పోరాట సమితి గ్రామ కమిటీ ఎన్నిక

తరిగొప్పుల: యాదవ సంఘం హక్కుల పోరాట సమితి గ్రామ కమిటీలను శనివారం ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో యాదవ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు రవీందర్ యాదవ్ సమక్షంలో వివిధ గ్రామాల అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్‌యాదవ్ పాల్గొని గ్రామశాఖ అధ్యక్షుడిగా జల్తారు మహేందర్, ఉపాధ్యక్షుడిగా పోతరబోయిన ఎలేందర్, మండల కార్యదర్శిగా మోడికె కుమార్, కాయితపల్లి గ్రామశాఖ అధ్యక్షుడిగా కాగిత శ్రావణ్‌యాదవ్‌ను ఎన్నుకున్నారు.

ఆర్ఐ, సిబ్బందిపై ట్రాక్టర్ డ్రైవర్ల దౌర్జన్యం

చిల్పూరు తహసీల్దార్ ఆఫీస్‌కు తాళం

కార్యాలయానికి తాళం వేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్

తహసీల్దార్ కార్యాలయం ముందు అడ్డుగా నిలిపిన ట్రాక్టర్లు

చిల్పూరు, మార్చి 22 : ప్రభుత్వ అనుమతితోనే మట్టిని తరలిస్తున్నారా? అని ప్రశ్నించిన ఆర్ఐ, తహసీల్దార్ ఆఫీస్ సిబ్బందిపై ట్రాక్టర్ డ్రైవర్లు దౌర్జన్యం చేయడంతోపాటు తహసీల్దార్ ఆఫీస్‌కు తాళం వేసిన ఘటన చిల్పూరులో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. తహసీల్దార్ ఆఫీస్ ముందు నుంచి శనివారం కొన్ని ట్రాక్టర్లలో మట్టి తరలిస్తున్నారు. గమనించిన ఆర్ఐ చీకటి వినీత్ కుమార్, తహసీల్దార్ ఆఫీస్ సిబ్బంది డ్రైవర్లను ప్రశ్నించారు. దీంతో ఆగ్రహించిన ట్రాక్టర్ డ్రైవర్ తోట శ్రీనివాస్‌తోపాటు మరికొందరు తహసీల్దార్ ఆఫీసుకు తాళం వేసి దౌర్జన్యం చేశారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ ఆఫీస్ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నవీన్‌కుమార్ తెలిపారు. అనంతరం ఆర్ఐ మాట్లాడుతూ విధులు నిర్వర్తిస్తున్న తహసీల్దార్ ఆఫీస్ సిబ్బందిపై దౌర్జన్యం చేసి కార్యాలయానికి తాళం వేసిన ఉదంతంలో అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు ఉన్నారని ఆరోపించారు.

'గ్రామ పాలన అధికారి' జీవోపై హర్షం

జనగామ చౌరస్తా, మార్చి 22: గ్రామ స్థాయిలో రెవెన్యూశాఖ విధులు నిర్వర్తించేందుకు కొత్తగా 'గ్రామ పాలన అధికారుల' నియామకం పేర ప్రభుత్వం జీవో ఎంఎస్ నంబర్ 41 జారీ చేయడాన్ని స్వాగతిస్తున్నట్లు గ్రామ రెవెన్యూ అధికారుల జేఏసీ జనగామ జిల్లా చైర్మన్ పెండెల శ్రీనివాస్, కార్యదర్శి నామాల పరశురాములు సంయుక్త ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో వీఆర్వోలుగా విధులు నిర్వర్తించి ప్రస్తుతం వేరే శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులను ఎలాంటి షరతులు లేకుండా వారి అనుభవం, అర్హతల ఆధారంగా గ్రామ పాలన అధికారులుగా నియమించాలని కోరారు.

ఇసుక అక్రమ తరలింపుపై ఆగ్రహం

- ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అనుమతులిచ్చారని ఆరోపణ
- కడవెండి వాగులోకి దిగిన ట్రాక్టర్లను అడ్డుకున్న స్థానికులు

గ్రామస్తులు అడ్డుకున్న ట్రాక్టర్లు

దేవరుప్పుల, మార్చి 22: కడవెండి వాగు నుంచి ఇసుక అక్రమ రవాణాపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని లకావత్ తండాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం తహసీల్దార్ అనుమతులు ఇవ్వగా శనివారం 13 ట్రాక్టర్లు వాగులోకి దిగి ఇసుక తరలిస్తుండటంతో స్థానికులు అడ్డుకున్నారు. స్థానిక అవసరాలకు అనుమతులు ఇవ్వని అధికారులు ఇతర గ్రామాలకు ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారు. పది రోజుల క్రితం ఇసుక తరలించకుండా ఎస్సై సృజన్‌కుమార్ దారి మూయించారని, మళ్లీ అధికారులే ఇందిరమ్మ ఇళ్ల పేర స్థానికేతరులకు అనుమతులు ఇవ్వడమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీనిపై తహసీల్దార్ మహిపాల్‌రెడ్డిని బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు తాటిపల్లి మహేశ్ అడగ్గా బరాబర్ అనుమతులు ఇస్తామన్నట్లు తెలిసింది. ఇందిరమ్మ ఇళ్ల పేర అనుమతులు ఇస్తున్నా, తండాకు కాకుండా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీనిపై రెవెన్యూ అధికారులను వాకబు చేయగా అనుమతులు ఇవ్వడమే తమ బాధ్యత అని, ఎక్కడికి పోతుందో చూసేందుకు సిబ్బంది లేరని సెలవిచ్చారు. కాగా ఇసుక తరలింపు విషయంలో గ్రామస్తులంతా రాజకీయాలకతీతంగా ఏకమై తహసీల్దార్‌తో ఇసుక తరలింపు అనుమతులు ఇవ్వొద్దని తెలపాలని నిర్ణయించినట్టు పేర్కొన్నారు.

చిరువ్యాపారులకు గొడుగుల పంపిణీ

చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేసిన చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు

జనగామ చౌరస్తా, మార్చి 22: హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ హైదరాబాద్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో చిరువ్యాపారులకు గొడుగులు పంపిణీ చేశారు. ఎండలో కూర్చొని చెప్పులు కుట్టుకునేవారితోపాటు పూలు, పండ్లు విక్రయించే వారికి దాత విద్యుత్‌శాఖ ఏడీఈ అమృత సహకారంతో గొడుగులు అందజేశారు. ట్రస్ట్ అధ్యక్షుడు మూడే రవినాయక్, తెలంగాణ వికలాంగుల వేదిక అధ్యక్షుడు మేకల సమ్మయ్య, బొట్ల సుమతి, సిద్ధులు, కరుణాకర్, మల్లికార్జున్, బుచ్చిరెడ్డి, జైనుద్దీన్ పాల్గొన్నారు.

ఉరేసుకుని ఒకరి ఆ